# ప్రజాపక్షం జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి



## నిర్మల్‌లోనే నాణ్యమైన విద్యను అందిస్తున్నాం..

ఆల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి.

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా టాపర్స్‌గా ఆల్ఫోర్స్ విద్యార్థులు..







వివరాలు మెయిన్‌లో...


## ప్రజల ఆరోగ్యం, రక్షణే ఎన్‌టిపిసి ప్రథమ బాధ్యత

* బూడిద బాధితులను పరామర్శించిన ఎంపి వంశీకృష్ణ
* అధికారులపై ఆగ్రహం : నిర్లక్ష్యంపై కేంద్రానికి ఫిర్యాదు




**ప్రజాపక్షం/అంతర్గాం :** దేశానికి వెలుగులను అందిస్తున్న ఎన్‌టిపిసి సంస్థ రామగుండం ప్రజల రక్షణ, ఆరోగ్యం విషయంలో పూర్తి నిర్లక్ష్యాన్ని కనబరుస్తున్నదని, ప్రజలను చీకటిమయంలోకి నెట్టివేస్తున్నదని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. గురువారం సాయంత్రం పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం కుందనపల్లి అక్బర్‌నగర్ కాలనీ వద్ద పైప్‌లైన్ పగిలి బూడిద నీరు ఇళ్లలోకి చేరిన ప్రదేశాన్ని ఎంపీ పరిశీలించారు. బూడిద బాధితుల ఇళ్లకు వెళ్లి పరామర్శించారు. యాష్‌పాండ్, పైప్‌లైన్‌లను పరిశీలించారు. పైప్‌లైన్ తరువాయి 4లో


## తెలిసి తప్పు చేస్తున్నారా...?



### చెన్నూరులో పట్టా మార్పిడికి అధికారి భారీ యత్నం ..!

ప్రజాపక్షం/ చెన్నూరు : చెన్నూరు తహసీల్దార్ కార్యాలయంలో కొందరు రెవెన్యూ అధికారులు తప్పుడు పత్రాలతో పట్టాలు మార్చేందుకు ప్రయత్నిస్తున్నారనే ఆరోపణలు కలకలం రేపుతున్నాయి. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం, ఏకంగా 56 ఎకరాల భూమిని అక్రమంగా మార్చేందుకు కోటి రూపాయల ఒప్పందం కుదిరినట్లు తెలుస్తోంది. మండలంలోని ఆస్నాద్ గ్రామ శివారులో 75 ఏళ్ల నాటి మహ్మద్ మూసా, రహీం అనే ఇద్దరు నవాబులకు ఉమ్మడిగా 56 ఎకరాల భూమి ఉంది. అయితే వారి భూమిని కాజేసేందుకు కొందరు పక్కా ప్రణాళికతో ప్రయత్నాలు చేస్తున్నారు. చెన్నూరుకు చెందిన ఓ దస్తావేజు లేఖరి, ఎంఎల్‌ఏ అనుచరుడైన ఓ కాంగ్రెస్ నేతతో కలిసి కొందరు రెవెన్యూ అధికారులతో కోటి రూపాయలకు ఒప్పందం కుదుర్చుకున్నట్లు సమాచారం. తండ్రికొడుకులుగా పేర్కొంటూ చెన్నూరు మున్సిపల్ కార్యాలయం నుంచి తప్పుడు మరణ ధ్రువీకరణ పత్రం పొందడమే కాకుండా, ఓ అనామకుడిని వారి వారసునిగా చూపిస్తూ నిర్మల్ జిల్లా కేంద్రం నుంచి తప్పుడు కుటుంబ సభ్యుల ధ్రువీకరణ పత్రం సృష్టించడం అనేక అనుమానాలకు తావిస్తోంది. ఓ కీలక రెవెన్యూ అధికారి ఈ అక్రమార్కులకు సహకరిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అంతేకాకుండా, తప్పుడు పద్ధతిలో పట్టాలు మార్చి ఆ భూములను సాగు చేసుకుంటున్న అమాయ రైతుల వద్ద కోట్లలో వసూళ్లు చేసినట్లు స్థానికంగా చర్చ జరుగుతోంది. ఈ విషయంపై స్థానిక తహసీల్దార్ మల్లిఖార్జున్‌ను తరువాయి 4లో


mee seva
TSGGDG
FORM No.6
GOVERNMENT OF TELANGANA
DEATH CERTIFICATE


mee seva
TSGGDG
GOVERNMENT OF TELANGANA
REVENUE DEPARTMENT
కుటుంబ సభ్యుల ధ్రువీకరణ పత్రము

## భూ భారతి చట్టంతో సాదా బైనామాలకు పరిష్కారం

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష




**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి:** భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన ఆర్వోఆర్ భూ భారతి చట్టం ద్వారా సాదా బైనామా దరఖాస్తులకు పరిష్కారం లభిస్తుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం ఓదెల మండలంలోని లక్ష్మీ ప్రసన్న ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు, అదనపు కలెక్టర్ డి.వేణు లతో కలిసి పాల్గొన్నారు.భూ భారతి చట్టం లోని వివిధ అంశాలను కలెక్టర్ రైతులకు, ప్రజలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెల్ల కాగితాల పై కొనుగోలు చేసిన సాధా బైనామా భూముల పట్టాలు అందించాలని గత ప్రభుత్వం తీసుకున్న దరఖాస్తుల పరిష్కారం పై ధరణిలో అవకాశం లేనందున హై కోర్టు స్టే విధించిందని, 9 లక్షల 24 వేల పెండింగ్ సాధా బైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టం సెక్షన్ 6 క్రింద ఆర్డిఓ లకు బాధ్యతలు అందించిందని అన్నారు.చిన్న సన్న కారు రైతులు 2014 కంటే ముందు కొనుగోలు చేసిన గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ తరువాయి 4లో

### భూభారతితో భూసమస్యలు పరిష్కారం

ఆధార్ తరహాలో భూకమతాలకు భూధార్ సంఖ్య
ప్రతి యేటా భూ రికార్డుల ఆధునీకరణ
అవగాహన సదస్సులో కలెక్టర్ పమేలా సత్పతి




వివరాలు మెయిన్‌లో...

## పైప్‌లైన్ పగిలి ఇళ్లను కమ్మేసిన ఎన్‌టిపిసి బూడిద!





* అక్బర్‌నగర్ కాలనీ బాధితులను అదుకోవాలి
* అధికారుల వైఖరి పట్ల బిఆర్ఎస్ నాయకుల నిరసన

**ప్రజాపక్షం/అంతర్గాం :** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం కుందనపల్లి సమీప అక్బర్‌నగర్‌లో బుధవారం రాత్రి ఎన్‌టిపిసి బూడిదను యాష్‌పాండ్‌లోకి సరఫరా చేసే పైప్‌లైన్ ఆకస్మాత్తుగా పగిలి బూడిదతోపాటు వేడి నీరు ఇళ్లపైకి ఎగజిమ్మింది. ఈ ఘటనతో కాలనీవాసులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. వారు తేరుకునేలోపే ఇళ్లలోకి, రహదారులపైకి బూడిద నీరు పారి తీవ్ర నష్టం జరిగింది. ఎక్కడ చూసిన బూడిద నీరే కనిపించడంతో ఏమి చేయాలో తెలియక కాలనీవాసులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ఇళ్లలో ఉన్న వస్తువులను బూడిద కప్పేసింది. కాలనీవాసుల సమాచారంతో ఎన్‌టిపిసి అధికారులు బూడిద సరఫరా నిలిపివేశారు. ఈ విషయమై శుక్రవారం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కౌశిక హరి అక్బర్‌నగర్‌లోని బూడిదతో నిండిన ఇళ్లను పరిశీలించారు. బాధితులతో మాట్లాడి తరువాయి 4లో

## శ్రీ వేణుగోపాల స్వామి భూముల వేలం

**ప్రజాపక్షం/రామడుగు :** దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆదేశాల మేరకు రామడుగు మండలం గుండి గ్రామంలోని శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయ భూములను కౌలు ద్వారా సేద్యం చేయుటకు శుక్రవారం బహిరంగ వేలం వేయబడునని దేవాదాయ శాఖ ఈవో మారుతి తెలిపారు. సర్వే నెంబర్ 207 ఒకర ఎకరం 17 గుంటలు, 208లో ఒక ఎకరం 28 గుంటలు, 209లో ఒక ఎకరం మూడు గుంటలు,189/ఏలో మూడు ఎకరాల పంతొమ్మిది గుంటలు , 189/బిలో మూడు ఎకరాల 15 గుంటలు, 210లో ఐదు గుంటలు, 465లో రెండు ఎకరాల 29 గుంటలు, మొత్తం 13 ఎకరాల 9 గుంటల భూమిని కౌలు పొందడానికి ఒక్కొక్క సర్వే నెంబర్‌కు రూ.2000 ధరావత్తు చెల్లించి పాటలో పాల్గొనాలని తెలిపారు. కౌలు భూమి కాల పరిమితి రెండు సంవత్సరాలు మాత్రమే ఉంటుందని పేర్కొన్నారు.

## ‘జనసేన’ ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ




**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రవాదులు చేసిన హింసాత్మక దాడి ని ఖండిస్తూ కరీంనగర్ జనసేన పార్టీ నాయకుడు న్యాంతాబాద్ జనార్ధన్ ఆధ్వర్యంలో స్థానిక కమాన్ వద్ద కొవ్వొత్తులతో శాంతియుత ర్యాలీ నిర్వహించారు. మరణించిన పర్యాటకులు, హిందువుల ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. ఈ సంధర్బంగా జనార్ధన్ మాట్లాడుతూ ఇటీవలే బంగ్లాదేశ్, పశ్చిమ బెంగాల్‌తో పాటు తాజాగా కాశ్మీర్‌లో హిందువులపై దాడులకు పాల్పడుతూ హత్యలు చేయడం ఆందోళనక రమన్నారు. ఈ విషయంలో హిందూ సమాజం ఒకటి కావాలని, సెక్యులర్ ముసుగు వీడి భారతీయునిగా చూడాలన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తగిన కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మేడే పోస్టర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/గోదావరిఖని:** గోదావరిఖని ఆర్‌జి1 డివిజన్ ఉదయ్‌నగర్‌లోని సింగరేణి సివిక్ విభాగంలో 139వ మే డే గోడపత్రికలను ఐఎఫ్‌టియూ నాయకులు శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌టియూ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు ఈదునూరి నరేష్ మాట్లాడుతూ, దేశంలో 8గంటల పని విధానాన్ని కొనసాగించాలని, కార్మికులందరికి పిఎఫ్, ఈఎస్ఐ చట్టాలను అమలు చేయాలన్నారు. చికాగో అమరవీరుల స్ఫూర్తితో మేడే సభలు నిర్వహించాలని కార్మిక లోకానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియూ జిల్లా నాయకులు ఐ.రాజేశం, ఎడ్ల రవికుమార్, దీక్ష కుమారి, రాజేశ్వరీ, సాయి, హరి, జె.లక్ష్మి, మమత, దుర్గ, సంపత్, పోషమ్మ పాల్గొన్నారు.

## ఉగ్రదాడులకు నిరసనగా న్యాయవాదుల ర్యాలీ



**ప్రజాపక్షం/కరీంనగర్ప్రతినిధి :** జమ్మూకాశ్మీర్‌లోని పహాల్గంలో ఇటీవల ఉగ్రవాదులు చేసిన హింసాత్మక దాడిని నిరసిస్తూ కరీంనగర్ బార్ అసోసియేషన్ న్యాయవాదులు గురువారం ర్యాలీ నిర్వహించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లింగంపల్లి నాగరాజ్ నేతృత్వంలో న్యాయవాదులు విధులను బహిష్కరించి నల్ల బ్యాడ్జీలు ధరించి జిల్లా కోర్టు నుంచి డా.బిఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు నినాదాలతో ర్యాలీగా వెళ్లారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సంధర్బంగా నాగరాజు మాట్లాడుతూ పర్యాటకులపై జరిగిన ఈ దాడి దేశ ప్రతిష్టను దిగజార్చే చర్యగా ఉందని, భిన్నత్వంలో ఏకత్వంతో జీవించే భారతీయ ప్రజల మధ్య సామరస్యాన్ని దెబ్బ తీసే ప్రయత్నమని వ్యాఖ్యానించారు. ఉగ్రవాదంపై కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చనిపోయిన వారి కుటుంబాలకు సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కందుల అరుణ్ కు మార్, సభ్యులు బాస సత్యనారాయణ, కొరివి వేణుగోపాల్, పాక సజన్ కుమార్, కుసుంబ కృష్ణారావు, కోమల ఆంజనేయులు, కల్లెపల్లి లక్ష్మ య్య, చిలువేరి విక్రమ్, హర్జిత్ సింగ్, గోపాల్ రెడ్డి, ప్రభాకర్, రాజేశ్వర్ రావు, బేతి మహేందర్ రెడ్డి, శ్రావణ్, జి.శ్రీనివాస్, కిరణ్ కుమార్, రమేష్, గణేష్, గంగాధర్, నరసింహారెడ్డి, శ్రీనివాస్‌ల, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## విద్యార్ధులకు స్టడీ మెటీరియల్ అందజేత




**ప్రజాపక్షం/రామడుగు :** కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆద్వర్యంలో నిర్వహిస్తున్న ఒలం పియాడ్ ఫౌండేషన్ కోచింగ్‌లో భాగంగా మండలంలోని వెదిరలో అల్ఫోర్స్ హై స్కూల్‌లో గురువారం ప్రభు త్వ పాఠశాలలో 8వ,9వతరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పుస్తకాలను అల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మన్, ఫౌండేషన్ వ్యవస్థాపకుడు డా.వి.నరేందర్‌రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు 21 రోజుల పాటు ఉచిత భోజన వసతితో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే చక్కటి ప్రణాళిక లతో కార్యక్ర మాన్ని రూపొందించినట్లు తెలుపుతూ శుభాకాంక్షలు తెలియజేశారు. మొదటి దశలో 350 మంది విద్యా ర్థుల్లో 80 మంది విద్యార్థులు ఎంపికయ్యారని, వారికి రెండో దశలో శిక్షణ ఇవ్వడం జరుగు తుందని తెలి పారు. ప్రతి రోజు ఉదయం వ్యాయామం, యోగా, సాయంత్రం డ్యాన్స్ ఇతర కార్యక్రమాలను నిర్వహిం చడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ సందర్బంగా కలెక్టర్, డిఇఒ జనార్ధన్‌రావులకు ధన్య వాదాలు తెలి యజేశారు. ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులున్నారు.

## 27న రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

**ప్రజాపక్షం/వీణవంక :** ఎల్కతుర్తిలో ఈ నెల 27న నిర్వహించే బిఆర్‌ఎస్ రజతోత్సవ సభకు గులాబీ దండులా తరలిరావాలని పార్టీ శ్రేణులకు మాజీ ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వాల బాలకిషన్ రావు, మాజీ జడ్పిటిసి మాడ వనమాల సాదవరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ విజ య భాస్కర్ రెడ్డిలు పిలుపునిచ్చారు. మండలంలోని వీణవంక వాగుపై, మానేరు వాగుపై చెక్‌డ్యాంలు నిర్మించి రైతులకు పుష్కలంగా నీరు అందించిన ఘనత రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్‌దేనని కొనియాడారు. రాష్ట్రసాధన ఉద్యమ పార్టీగా, పదేండ్లు అధికార పార్టీగా, 16 నెలలు ప్రతిపక్ష పార్టీగా తెలంగాణ ప్రజల గొంతుకగా బిఆర్‌ఎస్ దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకుందన్నారు. కాంగ్రెస్ 6 గ్యారంటీల పేరుతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందని తెలిపారు. రజతోత్సవ సభకు తరలివెళ్లడానికి సుమారు 100 బస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు, పార్టీ శ్రేణులు ఈనెల 27న గ్రామ గ్రామాన బిఆర్‌ఎస్ జెండాలు ఎగురవేసి స్వచ్ఛందంగా తరలిరావాలని కోరారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ ఆద్వర్యంలో జరిగే ఈ రజతోత్సవ సభకు మండలం నుంచి 6 వేలకు పైగా బిఆర్‌ఎస్ శ్రేణులు తరలివెళ్లనున్నట్లు పేర్కొన్నారు.

## అమాయక ప్రజలపై ఉగ్రవాద దాడి హేయమైన చర్య

సిపిఎం మండల కార్యదర్శి చెల్పూరి రాము



**ప్రజాపక్షం/ఇల్లందకుంట :** జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రవాద దాడిని ఇల్లందకుంట సిపిఎం మండల కమిటీ తీవ్రంగా ఖండించింది. ఈ సంధర్బంగా సిపిఎం మండల కార్యదర్శి చెల్పూరి రాము మాట్లాడుతూ అమాయక ప్రజలు, పర్యాటకులపై ఉగ్రవాదులు కాల్పులు జరపడం హేయమైన చర్య అని పేర్కొన్నారు. మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. క్షతగాత్రులు తొందరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. హింసాత్మకమైన దా డిని కాల్పడిన ముష్కరులను కఠినంగా శిక్షించేలా కేంద్ర ప్రభుత్వం ప్రజలకు భరోసా కల్పించాలని, బాధిత కుటుంబాలకు రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇచ్చి న్యాయం చేయాలని కోరారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభు త్వం సమయాన్ని వృధా చేయకుండా జమ్మూకాశ్మీర్ ప్రజల సమస్యలకు రాజకీయ పరిష్కారం చూపాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఉచితంగా మజ్జిగ పంపిణీ




**ప్రజాపక్షం/చొప్పదండి :** చొప్పదండి ఎమ్మెల్యే డా.మేడిపల్లి సత్యం సతీమణి స్వర్గీయ మేడిపల్లి రూపాదేవి జన్మదిన సందర్భంగా గురువారం కాంగ్రెస్ పట్టణ అధ్యక్షు డు నిజానపురం చందు ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ పం పిణీచేశారు. కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## శుభకార్యంలో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు



**ప్రజా పక్షం/ముత్తారం :** ముత్తారం మండల కేంద్రానికి చెందిన మొగిలి కిరణ్(69 టీవీ)స్వప్న కుమార్తెకి నిర్వహించిన ఓ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అత్తె చంద్రమౌళి, మాజీ ఎస్సారెస్పీ చైర్మన్ చల్ల సమ్మయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు నిమ్మతి రమేష్, అమ్ము వినోద్ కుమార్,తూటి లక్ష్మ ణ్, నిమ్మతి ఆశాలు, బత్తుల రాములు, కలవేన బాలమల్లు తో పాటు తదితరులు పాల్గొన్నారు. చిన్నారిని దీవించిన కాంగ్రెస్ నాయకులు : ముత్తారం మండల కేంద్రానికి చెందిన మొగిలి కిరణ్ స్వప్న కుమార్తెకి నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని అమ్మాయిని దీవించి శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం,మండల అధ్యక్షులు దొడ్డ బాలాజీ, ముత్తారం గ్రామ మాజీ సర్పంచ్ తూటి రజితరఫీ, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు గాదం శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్యాల శంకర్, మల్యాల రామస్వామి, మల్యాల బాలు,కోల విజయ్, రాపెల్లి సురేందర్, ఆకోజు అశోక్,తదితరులు పాల్గొన్నారు.

## యువతి వివాహానికి చేయూత



**ప్రజాపక్షం/పాలకుర్తి :** పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం బామ్లా నాయక్‌తండాకు చెందిన పేద యువతి బానోతు శిరీష వివాహానికి ఆ గ్రామ తాజా మాజీ సర్పంచి బదావత్ రాజు నాయక్ రూ.10 వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. శుక్రవారం శిరీష వివాహం అరుణ్ కుమార్‌తో జరిగింది. ఈ సందర్భంగా రాజునాయక్, అతడి భార్య లక్ష్మిలు ఆర్థిక సాయాన్ని అందజేసి వధూవరులను ఆశీర్వదించారు. రాజునాయక్‌ను శిరీష తల్లిదండ్రులు బానోతు వీరు, లక్ష్మిల తోపాటు మూడ్ రమేష్, సామ్యూల్, రాజేష్, రాజేందర్, రవి, గోపాల్ తదితరులు అభినందించారు.

## మూర్మూర్‌లో క్రికెట్ పోటీలు



**ప్రజాపక్షం/అంతర్గాం:** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం మూ ర్మూర్, ఎల్లంపల్లి ఉమ్మడి పంచాయతీ పరిధిలో విజయమ్మ ఫౌం డేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలను రామగుండం మాజీ ఎమ్మెల్యే, బిఆర్‌ఎస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రామగు ండం నగరపాలక మాజీ డిప్యూటి మేయర్ నడిపెల్లి అభిషేక్‌రావు, మాజీ సర్పంచి ప్రవీణ్‌కుమార్, మాజీ ఫ్లోర్ లీడర్ నారాయణదాసు మారుతి, బిఆర్‌ఎస్ రామగుండం పట్టణ అధ్యక్షుడు బొడ్డుపల్లి శ్రీనివాస్, కిరణ్, రాజేష్‌కుమార్, గ్రామస్థులు పాల్గొన్నారు.

## చెట్లను తొలగించిన సెస్ సిబ్బందిపై కార్యదర్శి ఫిర్యాదు..

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట :** మండలంలోని గొల్లపల్లి గ్రామంలో అనుమతి లేకుండా చెట్లను విచక్షణ రహితంగా కొట్టివేసిన సెస్ సిబ్బందిపై గొల్లపల్లి కార్యదర్శి ఎల్లారెడ్డిపేట పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.వివరాల్లోకి వెళితే ప్రభుత్వ నిధులతో పెట్టిన చెట్లను కట్టర్‌తో తీసి తొలగించడంతో గ్రామకార్యదర్శి తాటికొండ రామ కృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు.ఉపాధిపథకం కింద ఉన్న చెట్లను గొల్లపల్లి వద్ద ఉన్న మూడు గుడుల వద్ద సెస్ సహాయక సిబ్బంది ద్యాపలక్ష్మ ణ్,దాసరిబాబులపై ఠాణాలో ఫిర్యాదు అయ్యారు.

## సిమెంట్ విరాళంగా అందించిన బిర్లా ఏ1 అదానీ సంస్థ



ప్రజాపక్షం / వేములవాడ : శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి పనులకు గాను బిర్లా ఏ1 సిమెంట్ సంస్థ అదానీ గ్రూప్ ఆఫ్ కంపెనీస్‌లో భాగమైన సందర్భంగా వారి యొక్క మొదటి సిమెంట్ లోడ్ సుమారు రెండు లక్షల విలువ గల సిమెంట్ బస్తాలను ఆ సంస్థకు చెందిన అధికారులు గురువారం విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణఅధికారి కే. వినోద్ రెడ్డి, ఇంజనీరింగ్ విభాగానికి చెందిన అసిస్టెంట్ ఇంజనీర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

## ఘనంగా పాఠశాల వార్షికోత్సవ వేడుక

ప్రజాపక్షం/ముస్తాబాద్ : ముస్తాబాద్ మండల కేంద్రంలో మహర్షి ఇంగ్లీష్ మీడియం పాఠశాల కరస్పాండెంట్ జలజ రామ్మోహన్ రావు ఆధ్వర్యంలో 32వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వార్షికోత్సవంలో విద్యార్థిని విద్యార్థులకు ఉపన్యాసం, వివిధ సాంస్కృతిక కళా ప్రదర్శనలు నిర్వహించారు. వార్షికోత్సవ వేడుకలకు మండలంలోని వివిధ పార్టీల నేతలు నాయకులు తాజా మాజీ ప్రజా ప్రతినిధులు విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధారాణి, ఉత్పల, శ్రీనివాస్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు

ప్రజాపక్షం/రుద్రంగి: రుద్రంగి మండల కేంద్రంలో గురువారం మాజీ జెడ్పీటీసీ గట్ల మీనయ్య విలేఖరులతో మాట్లాడుతూ రుద్రంగి మండల కేంద్రంలో నిర్మిస్తున్న ఎంఆర్‌సి భవన నిర్మాణానికి నిధులు తక్కువ పడడంతో స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే స్పందించి 7లక్షల 90వేల రూ.ల ప్రొసిడింగ్ ఇవ్వడంతో ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఆయన సొంత గ్రామమైన రుద్రంగి గ్రామాన్ని తక్కువ కాలంలోనే అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తూ గ్రామ ప్రజలందరి అభిమానాన్ని చూరగొంటున్న ప్రభుత్వ విప్‌కు గ్రామ ప్రజలు, నాయకులు కృతజ్ఞతలు తెలుపుతున్నారన్నారు.

## ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమమే!

* జెఎసి ఛైర్మన్ బొంకూరి శంకర్, కన్వీనర్ తూము రవీందర్




ప్రజాపక్షం/అంతర్గాం : రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులందరూ కష్టపడి పనిచేస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రభుత్వానికి మంచిపేరు తీసుకవస్తున్నారని, అయినప్పటికి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంలేదని, రానున్న రోజుల్లో సమస్యలను పరిష్కరించకుంటే ఉద్యమం తప్పదని తెలంగాణ ఉద్యోగుల జెఏసి ఛైర్మన్ బొంకూరి శంకర్, అంతర్గాం తహసీల్దారు, జెఏసి పెద్దపల్లి జిల్లా కన్వీనర్ తూము రవీందర్ పటేల్ అన్నారు. శుక్రవారం రాష్ట్ర కమిటి పిలుపు మేరకు పెద్దపల్లిలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సమావేశ మందిరంలో జెఏసి కార్యవర్గ సమావేశం జరిగింది. ఉద్యోగుల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తామని, వెంటనే పెండింగ్‌లో ఉన్న అన్ని సమస్యలను పరిష్కరించాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఉద్యోగుల పెండింగ్ బిల్లులు, 5 డిఏలను చెల్లించాలి, పాత పింఛన్ విధానం కొనసాగించాలి, 51 శాతం ఫిట్‌మెంట్‌తో పిఆర్‌సిని ప్రకటించి అమలు చేయాలి, ఈహెచ్‌ఎస్ అమలు చేసి మెరుగైన వైద్య సదుపాయాలు అందించాలి, ఉపాధ్యాయులు, అంగన్వాడీ ఉపాధ్యాయుల అన్ని సమస్యలు పరిష్కరించాలి, కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ సమావేశంలో తీర్మానం చేశారు. ఈ సమావేశంలో అన్ని సంఘాల బాధ్యులు సత్యనారాయణ, బ్రహ్మానందరెడ్డి, పి.కిషన్, గుండు కృష్ణమూర్తి, మెరుగు సతీష్, కె.లక్ష్మణ్, కె.సారయ్య, బి.పరుశురాముడు, ఎస్.కొమురయ్య, ఎస్.కనకయ్య, శ్రీనివాస్‌గౌడ్, మనోహర్ రెడ్డి,శ్రీధర్, సందీప్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, శ్రీనివాస్, ఉపేందర్, అనిత, సుమలత శిల్పలు పాల్గొన్నారు.

## ముస్లింల ఆధ్వర్యంలో కొవ్వొత్తుల నివాళి



ప్రజాపక్షం/పెద్దపల్లిటౌన్ : పహెల్గాం ఉగ్రదాడిలో మరణించిన పర్యాటకులకు పెద్దపల్లి ముస్లింల కొవ్వొత్తుల ద్వారా నివాళులర్పించారు. బుధవారం రాత్రి సాయంత్రం 7 గంటలకు జెండా చౌరస్తాలో కొవ్వొత్తుల ద్వారా ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాశ్మీర్‌లోని పహెల్గాంలో జరిగిన క్రూరమైన ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని, ఉగ్రవాదం, హింసకు వ్యతిరేకంగా ఐక్య తను చాటడమే లక్ష్యంగా, భారతీయులంతా ఒకటేనని, ఇలాంటి దాడులను తాము తీవ్రంగా వ్యతిరేకి స్తున్నామని, ఖండిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ మాజీ జనరల్ సెక్రటరీ ఎం.ఎ. హమీద్, జామియా మస్జిద్ కార్యదర్శి ముహమ్మద్ ఆరిఫుద్దీన్, కాంగ్రెస్ నేతలు సయ్యద్ మొయిజుద్దీన్ సజ్జాద్, డి. సత్యనారాయణ రెడ్డి, పెద్దపల్లి ఫంక్షన్ హాల్ అసోసియేషన్ కార్యదర్శి ఎం.ఎ. హాదీ, బిఆర్‌ఎస్ నేత తబ్రేజ్ ఖాన్, ఎంఐఎం టౌన్ ప్రెసిడెంట్ ఇమ్రాన్, సయ్యద్ మతీనుద్దీన్, కోఆప్షన్స్ ఫహీముద్దీన్, జావేద్ ఇంజనీర్, మౌలానా ఇమ్రాన్ సూఫీ, మౌలానా లాయిఖుల్లా, ముస్లిం యూత్ సభ్యులు అబ్బూర్ రెహ్మాన్ షాకిర్, ఇలియాస్ గోహర్, రఫీద్దీన్, ఇమ్రాన్ అడ్వకేట్, ముజాహిద్ రజా, యాకూబ్ రజా, ముహమ్మద్ అఫ్జల్, మిర్జా మసూద్ బేగ్, అబ్దుల్ మన్నాన్, మంజర్ బేగ్, జమాఅత్ ఇస్లామీ హింద్ సభ్యులు ముస్లిం యువకులు పాల్గొన్నారు.

## రామగుండం కార్పొరేషన్‌లో లింగాపూర్ విలీనం!

* ఉపాధి పనులు కోల్పోయ్యామని కూలీల నిరసన



ప్రజాపక్షం/అంతర్గాం:రామగుండం నగరపాలక సంస్థలో అంతర్గాం మండలం లింగాపూర్ గ్రామ పంచాయతీని విలీనం చేయడాన్ని వ్యతిరేకిస్తూ ఆ గ్రామ ఉపాధి హామీ కూలీలు గ్రామ నాయకుడు నిమ్మరాజుల రవి ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. గ్రామ విలీనానికి సంబంధించి గెజిట్ నోటిఫికేషన్ జారీ కావడంతో అధికారులు ఉపాధి పనులను నిలిపివేశారు. దీంతో పని ప్రదేశంలో కూలీలందరూ ఆందోళన చేపట్టారు. ఇప్పటికే తమ గ్రామ సాగు భూములు, ఇళ్లను సింగరేణి కింద సేకరించడంతో ఉపాధి లేకుండా పోయిందని, వ్యవసాయ కూలీ పనులు కూడ తమకు లేకుండా పోయ్యాయన్నారు. కేంద్ర ప్రభుత్వ ఉపాధి హామీ కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న క్రమంలో గ్రామ విలీనం వల్ల ఈ ఉపాధి కూడ లేకుండా పోతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా ఇంటి పన్నులు, కరెంటు బిల్లులు తమపై అదనపు ఆర్థిక భారాన్ని మోపుతున్నారని అన్నారు. ఎన్నికల సమయంలో హామీ ఇచ్చి ఎమ్మెల్యేగా గెలిచాక గ్రామాన్ని విలీనం చేసి తమకు అన్యాయం చేశారని వాపోయారు. వెంటనే గ్రామ విలీనం నిర్ణయాన్ని మార్చుకొని గ్రామ పంచాయతీగానే లింగాపూర్‌ను కొనసాగించాలని రామగుండం ఎమ్మెల్యేను, రాష్ట్ర ప్రభుత్వాన్ని వారు కోరారు.

## స్వర్ణకారులను ఆదుకోండి

ప్రజాపక్షం/ముస్తాబాద్ : కళాత్మకంగా బంగారంతో ఎన్నో డిజైన్లు చెక్కిన స్వర్ణకార వృత్తి రోజు రోజుకు అంతరించిపోతున్నది. ఉపాధి లేక స్వర్ణకారులు వృత్తికి దూరమవుతున్నారు. ఈ సందర్భంగా చింతోజు బాలయ్య మాట్లాడుతూ ముస్తాబాద్ మండలంలో జగదాంబ జ్యువెలరీ బంగారు ఆభరణాల తయారీ, అమ్మకం రంగంలోకి ప్రయివేట్ సంస్థలు రావడంతో మండలంలోని స్వర్ణకారులకు మరిన్ని తిప్పలు మొదలయ్యాయి. ప్రస్తుతం స్వర్ణకారులు దుర్భర దారిద్ర్యంలో కొట్టుమిట్టాడుతున్నారు. వృత్తిలో ఉపాధి లేక కూలీలుగా మారుతున్నారని అన్నారు. జగదాంబ జ్యువెలరీ మండలం నుండి తరలించి స్వర్ణకారుల వృత్తిని కాపాడాలని శాంతియుతంగా రిలే నిరాహార దీక్ష చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో చింతోజు శ్రీనివాస్, తుమ్మనపల్లి సతీష్, వెంగళం శ్రీనివాస్, నారోజు రాజు, నవీన్, శ్రీకాంత్, హనుమయ్య, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రవాదుల దాడి మృతులకు సంతాపం

దాడిని ఖండించిన అధ్యక్షులు కిషన్ రెడ్డి

ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి : ఉగ్రవాదులు జరిపిన దాడిలో మృతి చెందిన 28 కుటుంబాలకు జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, ప్రధానకార్యదర్శి తిరునగరి శ్రీనివాస్ తదితరులు ప్రెస్ క్లబ్ పక్షాన సంతాపం ప్రకటించారు. గురువారం జగిత్యాల ప్రెస్ క్లబ్ లో పాకిస్థాన్ ఉగ్ర దాడి మృతుల కుటుంబాలకు సానుభూతి తెలుపడంతో పాటు మృతులకు నివాలార్పించారు.ఈ సందర్భంగా అధ్యక్షులు కిషన్ రెడ్డి మాట్లాడుతూజమ్మూ కాశ్మీర్ లోని అనంత్ నాగ్ జిల్లాలోని పహల్గాంలోని బైసారన్ లోయలో పాకిస్థాన్ ఉగ్రవాదులు జరిపిన దాడిలో 28 మంది మృతి హిందువులు చెందడం, 20 మందికి తీవ్ర గాయాలు కావడం యావత్ దేశాన్నే తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు. మినీ కాశ్మీర్ అందాలను చూడడానికి వచ్చిన వారిపై పాకిస్థాన్ ఉగ్ర మూకలు విచక్షణ రహితంగా ఒక్కసారిగా కాల్పులు జరుపడం 28 మందిని దారుణంగా చంపడం అతి కిరాతకమన్నారు. ఈ సంఘటనను జగిత్యాల ప్రెస్ క్లబ్ పక్షాన కిషన్ రెడ్డి,టీ. శ్రీనివాస్,రాజు, లింగారెడ్డి, రవీందర్ రావు,ఆర్. శ్రీనివాస్,రమేష్, కాంతరావు, రాజలింగం, మహేంద్ర నాథ్,కిషన్‌రావు, కాముని శ్రీనివాస్, సతీష్,తదితరులు ఖండించారు.

## దాడి మృతుల కుటుంబాలకు కేంద్రం సాయం అందించాలి

మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శోభారాణి



ప్రజాపక్షం/జగిత్యాల : పహల్గాంలోఉగ్రవాదులు జరిపిన దాడిలో మృతి చెందిన కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సాయం చేసి భరోసా కల్పించాలని మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి శోభారాణి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శోభారాణి గురువారం ఉగ్ర దాడి మృతులకు సంతాపం తెలియ జేయడంతో పాటు మృతుల కుటుంబాలకు సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా శోభారాణి మాట్లాడారు.ఈ సంఘటనను ఖండిస్తున్నామని శోభారాణి తెలిపారు.

# కష్టపడి కాదు..ఇష్టపడి చదివితేనే ఉన్నత స్థానం

* ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మి నారాయణ
* శాత్రాజుపల్లి ఇంటర్ టాపర్స్‌కు సన్మానం

ప్రజాపక్షం/వేములవాడ : కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితేనే ఉన్నతంగా ఎదుగుతామని ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మి నారాయణ అన్నారు. ఇంటర్ ఫలితాలలో మున్సిపల్ పరిధిలోని శాత్రాజుపల్లి గ్రామానికి చెందిన గుడిసె జశ్వంత్ కుమార్ బైపిసి సెకండ్ ఇయర్ 968/1000, మూలే జశ్వంత్ ఎంపిసి సెకండ్ ఇయర్ 963/1000, గుడిసె రిశ్వంత్ కుమార్ ఎంపిసి ఫస్ట్ ఇయర్ 446/470 అత్యుత్తమ మార్కులు సాధించి శాత్రాజుపల్లి గ్రామానికి వన్నె తెచ్చిన విద్యార్థులకు గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయులు, నాయకుల ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మి నారాయణ మాట్లాడుతూ ఇంటర్ విద్య అంటేనే కార్పోరేట్ ప్రయివేట్ కళాశాలల విద్య అనే అపవాదును పటాపంచలు చేసి ప్రభుత్వ గురుకుల కళాశాలలో చదివి అత్యధిక మార్కులు సాధించి ప్రతిభ కనబరిచి ఎందరో పేద, మధ్య తరగతి విద్యార్థులకు మార్గదర్శకంగా నిలివారని, లక్షలు వెచ్చించి కార్పోరేట్ కళాశాలలో చదివే విద్యార్థులకు దీటుగా లక్షణంగా రూపాయి ఖర్చు లేకుండా అనుభవజ్ఞులైన అధ్యాపకుల బోధనలతో సకల సౌకర్యాలతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న గురుకుల విద్యను సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలతో ఉన్నతమైన ప్రతిభ కనబర్చి అందరికి ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు విక్కుర్తి లక్ష్మి నారాయణ, ఉపాధ్యాయులు వనపర్తి మల్లేశం, గ్రామ సంఘ నాయకులు ముదిరాజ్, విశ్వ బ్రహ్మణ, రజక, మాల, మాదిగ నాయకులు రేగుల రాజేశం, స్థంభంపల్లి తిరుపతి, వనపర్తి జగన్, చెర్ల రమేష్, పొశం కిషన్, గుడిసె మనోజ్, నాగి సంతోష్, గుడిసె ప్రభాకర్, కొన్నాల రఘుపతి, గుడిసె ప్రభాకర్, మూలె కిషోర్, గుడిసె పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గుర్తింపు లేని పార్టీల వివరాలు అందించాలి

* భారత ఎన్నికల కమిషన్ కార్యదర్శి లౌకుష్ యాదవ్
* రిజిస్టర్ గుర్తింపు లేని పార్టీల నివేదిక పై జిల్లా ఎన్నికల అధికారులతో రివ్యూ

ప్రజాపక్షం / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి : ఏప్రిల్ 28 నాటికి రిజిస్టర్ గుర్తింపు లేని పార్టీల వివరాలు అందించాలని భారత ఎన్నికల కమిషన్ కార్యదర్శి లౌకుష్ యాదవ్ అన్నారు. గురువారం భారత ఎన్నికల కమిషన్ కార్యదర్శి లౌకుష్ యాదవ్ రిజిస్టర్ కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారత ఎన్నికల కమిషన్ కార్యదర్శి లౌకుష్ యాదవ్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా రిజిస్ట్రేషన్ చేసుకుని గుర్తింపు పొందని రాజకీయ పార్టీ వివరాలను జిల్లా ఎన్నికల అధికారులు సేకరించి ఏప్రిల్ 28 నాటికి భారత ఎన్నికల కమిషన్‌కు సమర్పించాలని సూచించారు. రాజస్థాన్ హర్యానా రాష్ట్రాలను మినహాయించి దేశంలోని మిగిలిన రాష్ట్రాలు కేంద్ర పాలిత ప్రాంతాలలో జిల్లా ఎన్నికల అధికారులకు ఏప్రిల్ 22న రిజిస్టర్ చేసుకుని గుర్తింపు లేని రాజకీయపార్టీల వివరాల సేకరణ గురించి మార్గదర్శకాలు జారీ చేశామని, వాటిని తూచా తప్పకుండా పాటించాలని అన్నారు. రిజిస్ట్రేషన్ చేసుకుని గుర్తింపు లేని రాజకీయ పార్టీల అధ్యక్షులకు సమాచారం అందించి ఎన్నికల కమిషన్



నిర్ణీత నమూనా ప్రకారం పార్టీ సంబంధిత వివరాల రిపోర్టు సంతకంతో సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో సంబంధిత ఎన్నికల అధికారులు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఘన సన్మానం

ప్రజాపక్షం/మల్లాపూర్ : భారతీయ కిసాన్ సంఘ్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడిగా ఇటీవల ఎన్నికైన కాసారపు భూమారెడ్డిని మున్నూరు కాపు సంఘం 1 ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సన్మానించారు. మండలవాసిగా జిల్లా అధ్యక్షునిగా ఎన్నికవ్వడం సంతోషాదాయకమని హర్షం వ్యక్తం చేశారు. రైతుల పక్షాన నిలబడి రైతుల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంలో ముందుంటానని భూమారెడ్డి తెలిపారు.మున్నూరుకాపు సంఘం సభ్యులు అధ్యక్షులు కనుక మోహన్ రెడ్డి, లక్ష్మం వెంకటేష్, సభ్యులు చంద్రశేఖర్, జలపతి, మహేష్, శేఖర్, నరేష్, అంజయ్య, చందు, రాకేష్, జలపతి, నర్సారెడ్డి, రాజేందర్ తదితరులు ఉన్నారు.

## 26న భూభారతిపై అవగాహన

ప్రజాపక్షం/మల్లాపూర్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న భూ భారతి చట్టంపై ఈ నెల 26 శనివారం అవగాహన కార్యక్రమం చేపట్టినట్లు తహశీల్దార్ వీర్ సింగ్ తెలిపారు. శనివారం మండల కేంద్రంలోనిని రైతు వేదికలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో మధ్యాహ్నం వేళ 1.30 గంటలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు మండల ప్రజలు పాల్గొనాలని సూచించారు.

## శాంతి భద్రతల పరిరక్షణలో సివిల్ ఆర్మ్డ్ పోలీస్ సిబ్బంది పాత్ర కీలకం

* పోలీస్ అధికారులకు, సిబ్బందికి మానసిక ఆరోగ్య అవగాహన సదస్సు
* జిల్లా ఎస్పీ మహేష్ బి. గీతే



ప్రజాపక్షం/ రాజన్న సిరిసిల్ల ప్రతినిధి : శాంతిభద్రతల పరిరక్షణకు ఎప్పుడు ముందుండే పోలీస్ సిబ్బంది, అధికారులకు మానసిక స్థితి ఎంతో కీలకమని మానసిక ఆరోగ్యం కాపాడటం అనేది తక్షణ ఆవశ్యకతగా గుర్తించి రాష్ట్ర డిజిపి జితేందర్ ఆదేశాల మేరకు గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో మానసిక నిపుణులు డాక్టర్ అశోక్ కుమార్, టీం చే మానసిక ఆరోగ్య అవగాహన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ అన్నారు. ఈ అవగాహన సదస్సులో పోలీస్ అధికారులు, సిబ్బంది ఎదుర్కొంటున్న వివిధ మానసిక ఒత్తిడులపై సమగ్ర అవగాహనకల్పించారు. ఒత్తిడి నిర్వహణ, మానసికస్థైర్యం, ఆత్మ విశ్వాసం పెంపు, కుటుంబ వ్యక్తిగత సమతుల్యత ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్ వంటి పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, ఆత్మహత్యల నివారణ సంస్థ చైర్మన్ డాక్టర్ అశోక్, సభ్యులు రామ కృష్ణ, సైకాలజిస్ట్ శైలజ, రామోజీరావు, బోడ అరుణ, సిఐ మొగిలి, మధుకర్, ఆర్ఐలు రమేష్, మధుకర్, యాదగిరి, ఎస్ఐ రమాకాంత్, రామ్మోహన్, ప్రశాంత్ రెడ్డి, శ్రీకాంత్, ఆర్ఎస్ఐలు శ్రావణ్, సాయికిరణ్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలిసి తప్పు చేస్తున్నారా...?

(మొదటి పేజీ తరువాయి)



వివరణ కోరగా.. మహ్మద్ మూసా, రహీంల పేరున 75 ఏళ్లుగా అస్నాద్ శివారులో భూములు ఉన్నట్లు రికార్డుల్లో ఉందని తెలిపారు. అయితే ఇటీవల ఆ భూములు మూసా పేరున మార్పబడినప్పటికి అందుకు సంబంధించిన పత్రాలు కార్యాలయంలో లేవని ఆయన చెప్పారు. కొద్ది రోజుల క్రితం జావీద్ అనే వ్యక్తి మూసా తన తండ్రి అని పేర్కొంటూ మరణ ధ్రువీకరణ పత్రంతో పాటు మరికొన్ని పత్రాలు సమర్పించాడని వాటి ఆధారంగా విచారణ చేపట్టి పట్టాలు మారుస్తున్నట్లు తహసీల్దార్ మల్లిఖార్జున్ వెల్లడించారు. ఈ వ్యవహారంలో మరిన్ని లోతైన విచారణ జరిపితే వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. అధికార యంత్రాంగం నిద్రావస్థ వీడి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# సామాజిక అంశాలపై పోలీస్ కళాబృందం అవగాహన

ప్రజాపక్షం/గొల్లపల్లి : జగిత్యాల జిల్లా గొల్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని రాఘవపట్నం గ్రామంలో మూఢనమ్మకాలు ,సామాజిక రుగ్మతల నిర్మూలన ,సోషల్ మీడియా ద్వారా మోసాలు ,రోడ్డు ప్రమాదాలు ,ఆన్ లైన్ మోసాలు,ఆత్మహత్యల నివారణ ,రోడ్డు ప్రమాదాలు, ట్రాఫిక్ నియమాలు ,గల్ఫ్ ఏజెంట్ల మోసాలు ,సీసీ కెమెరాల ఆవశ్యకత తదితర అంశాలపై పోలీసు శాఖ ఆధ్వర్యంలో పోలీస్ కళాబృందం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించినారు .కార్యక్రమంలో భాగంగా ఎస్సై చిర్ర సతీష్ మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్నాయని ,సైబర్ నేరగాళ్ల మాయ మాటలు నమ్మి మోసపోవద్దని ,ఎవరైనా మోసపోయినట్లయితే 1930 నెంబర్ కు ఫిర్యాదు చేయాలని ,పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని ,దీనివల్ల గ్రామంలో ఏ సంఘటన జరిగిన వెంటనే తెలుస్తుందని తెలిపారు .సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించాలని గ్రామస్తులను కోరారు .తల్లిదండ్రులు పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని అన్నారు



.యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకూడదని ప్రభుత్వం పోలీస్ తరఫున అన్ని విధాల సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు .వాహనదారులు మద్యం తాగి వాహనాలు నడపకూడదని ,లైసెన్స్ లేకుండా వాహనాలు నడపవద్దని ,డ్రైవింగ్ చేసేటప్పుడు హెల్మెట్ ధరించాలని వివరించారు .గ్రామాల్లో అనుమానాస్పద వ్యక్తులు ఎవరైనా కనబడితే పోలీస్ స్టేషన్ పోలీస్ స్టేషన్ కు తెలియపరచాలని ,చిన్నచిన్న తగాదాలకు జీవితం నాశనం చేసుకోవద్దని ,మంత్రాలు తంత్రాలు మూఢ నమ్మకాలు నమ్మవద్దని గ్రామాల్లో ఈ సమస్య ఉన్న వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లో తెలుపాలని లేదా 100 నెంబర్ కు ఫోన్ చేస్తే నిమిషాల్లో పోలీసులు మీ వద్దకు వస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై చిర్ర సతీష్ ,పోలీస్ సిబ్బంది కళాబృందం సభ్యులు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజల ఆరోగ్యం, రక్షణే ఎన్‌టిపిసిప్రథమ బాధ్యత

(మొదటిపేజీ తరువాయి)

పగలడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. విషపూరితమైన బూడిద విషయంలో ఎన్‌టిపిసి అధికారులు పూర్తి నిర్లక్ష్యాన్ని కనబరచారని, బూడిద నీటి సరఫరాలో తగిన జాగ్రత్తలు తీసుకోలేదని ఎంపీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రమాదం జరిగిన వెంటనే సహాయక చర్యలు ఎందుకు చేపట్టలేదన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా భద్రతా ప్రమాణాలు పాటించాల్సిన బాధ్యత అధికారులదేనని హెచ్చరించారు. ప్రజల రక్షణ, ఆరోగ్యం కోసం ప్రత్యేక నిధులు కేటాయించాలన్నారు. రామగుండం ప్రజలు ఎన్‌టిపిసి సంస్థకు సహకరిస్తున్నారని, అయితే అదే సమయంలో ప్రజల యోగ క్షేమాలు చూడాల్సిన బాధ్యత కూడ ఎన్‌టిపిసి యాజమాన్యానిదేనన్నారు. ఘటనపై పూర్తి విచారణ జరిపి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని, మరోసారి ఇలాంటి సంఘటనలు జరగకుండా తగిన భద్రత చర్యలు, జాగ్రత్తలు తీసుకోవాలని, బూడిద బాధితులకు తగిన నష్టపరిహారం ఇప్పించి పునరావాసం కల్పించాలని కోరుతూ కేంద్ర విద్యుత్తుశాఖ మంత్రికి లేఖ రాసినట్లు ఎంపీ వంశీకృష్ణ తెలిపారు. ఎంపీ వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బాబర్‌సలీంపాషా, నాయకులు ఇఫ్తాకర్ అహ్మద్, పానగంటి సత్యనారాయణ, తదితరులు ఉన్నారు.

## భూ భారతి చట్టంతో సాదా బైనామాలకు పరిష్కారం

(మొదటిపేజీ తరువాయి)

భూములకు మాత్రమే సాదా బైనామా పట్టా లభిస్తుందని అన్నారు. గడిచిన 12 ఏళ్ళలో సాదా బైనామా భూముల అనుభవంలో ఉన్న వారికి మాత్రమే దరఖాస్తులు పరిష్కారం అవుతాయని అన్నారు.భూ భారతి చట్టం ద్వారా పక్కగా భూ సరిహద్దులు నిర్ణయిస్తారని, రైతులకు, భూ హక్కుదారులకు ఉచిత న్యాయ సాయం అందుబాటులో ఉంటుందని అన్నారు. భూ భారతి చట్టం ప్రకారం అధికారులు అందించిన ఆర్డర్ పై సంతృప్తి చెందకుంటే బాధితులు అప్పీల్ చేసుకునే అవకాశం ఉందని అన్నారు. వారసత్వం లేదా వీలునామా ద్వారా భూమిపై హక్కుల సంక్రమిస్తే తహసీల్దార్ విచారణ జరిపి రికార్డుల్లో మ్యూటేషన్ చేస్తారని, నిర్ణీత గడువు 30 రోజుల లోగా మ్యూటేషన్ పూర్తి చేయకుంటే ఆటోమేటిక్ గా మ్యూటేషన్ జరుగుతుందన్నారు. భూముల రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ ముందు తప్పనిసరిగా భూమి సర్వే జరిపించి మ్యాప్ తయారు చేయాల్సి ఉంటుందన్నారు. భూముల విస్తీర్ణం మార్పులు చేర్పులకు అవకాశం ఉందని తెలిపారు. భవిష్యత్తులో మనిషికి ఆధార్ కార్డు ఉన్నట్లు భూమికి భూ దార్ కార్డు అందించడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి వ్యవస్థ వల్ల ఇబ్బంది పడని రైతు ఎవరూ లేరని అన్నారు. 15 నెలల నుంచి క్షుణ్ణంగా అధ్యయనం చేసి పేద ప్రజలకు న్యాయం జరిగేలా భూ భారతి చట్టం ప్రవేశ పెట్టారని అన్నారు.భూ భారతి చట్టం ప్రవేశం పెట్టడమే కాకుండా అధికారులను గ్రామాలకు పంపి భూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నామని అన్నారు. పెద్దపెల్లి నియోజకవర్గం లో రైతులు పండించిన సన్న ధాన్యం నేదుమంచిర్యాల ,ఆసిఫాబాద్ ,సిరిసిల్ల జిల్లాలకు కూడా తరలిస్తున్నామని అన్నారు. యాసంగి సీజన్ లో కూడా ప్రభుత్వం క్వింటాల్ వడ్లకు 500 రూపాయల బోనస్ అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య ,తహసిల్దార్ సునీత, రైతులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పైప్‌లైన్ పగిలి ఇళ్లను కమ్మేసిన ఎన్‌టిపిసి బూడిద!

(మొదటి పేజీ తరువాయి)

జరిగిన నష్టాన్ని గురించి తెలుసుకున్నారు. అదే సమయంలో అక్కడికి వచ్చిన ఎన్‌టిపిసి అధికారులతో బాధితులకు న్యాయం చేయాలని నాయకులు కోరారు. అయితే అధికారులు స్పందించకపోవడంతో వారు వెళ్లకుండా రోడ్డుపై బాధితులతో కలిసి బైఠాయించారు. చివరికి పోలీసులు జోక్యం చేసుకొని నచ్చజెప్పడం, తక్షణ సాయం అందిస్తామని ఎన్‌టిపిసి అధికారులు చెప్పడంతో ఆందోళన విరమించారు. ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా శాశ్వత చర్యలు తీసుకోవాలని ఎన్‌టిపిసి ఉన్నతాధికారులను వారు కోరారు.

## నేడు తాండూర్‌లో భూభారతి చట్టంపై అవగాహన సదస్సు

**ప్రజాపక్షం/తాండూర్ :** తాండూర్ మండల కేంద్రంలోని సురభి గోదా క్షేత్ర ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం మధ్యాహ్నం 2 గంటలకు భూభారతి ఆర్ఒఆర్ చట్టం 2025పై అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు తాండూర్ తహసీల్దార్ ఇమ్రాన్ ఖాన్ తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అధ్యక్షతన ఈ సమావేశం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ సదస్సుకు మండలంలోని అన్ని గ్రామాల రైతులు అధిక సంఖ్యలో పాల్గొనాలని, ఈ సమావేశలంలో భూభారతి చట్టంలోని భూ సమస్యలపై రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందని తహసీల్దార్ తెలిపారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణి

**ప్రజాపక్షం/ కాసిపేట:** కాసిపేట మండల కేంద్రంలో గురువారం బెల్లంపల్లి ఎంఎల్ఎ గడ్డం వినోద్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రత్నం ప్రదీప్ ఆధ్వర్యంలో 11 మంది లబ్దిదారులకు రూ. 2,48,000 విలువైన ముఖ్య మంత్రి సహాయ నిధి (సిఎంఆర్ఎఫ్) చెక్కులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా రత్నం ప్రదీప్ మాట్లాడుతూ పేదవారికి ఆర్థిక సహాయం అందించి వారికి తోడ్పాటు అందించాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బెల్లంపల్లి ఎంఎల్ఎ రిఫర్‌తో నిధులు విడుదల చేయడం జరిగిందని తెలిపారు. ప్రజలకు సేవ చేయడమే కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్‌పిటిసి రౌతు సత్తయ్య, మండల నాయకులు మైదం రమేష్, మెడ సమ్మయ్య, రాంచందర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు కౌటాలలో భూభారతి చట్టంపై అవగాహన సదస్సు

**ప్రజాపక్షం/ కౌటాల :** నేడు కౌటాల మండల కేంద్రంలోని రైతు వేదికలో మధ్యాహ్నం 2 గంటలకు భూభారతి చట్టంపై అవగాహన దస్సు నిర్వహించనున్నట్లు మండల వ్యవసాయాధికారి ప్రేమలత ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ), సబ్ కలెక్టర్ హాజరుకానున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఈ సదస్సులో మండల ప్రజా ప్రతినిధులు, రైతులు పాల్గొనాలని కోరారు.

## వాంకిడిలో సిసి రోడ్డు నిర్మాణానికి భూమిపూజ



**ప్రజాపక్షం/వాంకిడి :** వాంకిడి మండలంలోని సమేల గ్రామపంచాయతీలో గురువారం ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధుల ద్వారా మంజూరైన రూ. 13 లక్షల సిసి రోడ్డు నిర్మాణ పనులను కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా డిసిసి అధ్యక్షులు కొక్కిరాల విశ్వప్రసాద్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్రాగునీరు, రోడ్లు, నాలాల వ్యవస్థ, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, ఉచిత విద్యుత్తు, యువకులకు రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా రుణాల మంజూరు వంటి అనేక ప్రతిష్టాత్మక ప్రభుత్వ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం సమర్థవంతంగా అమలు చేస్తోందని అన్నారు. ఇటువంటి అభివృద్ధి కేవలం కాంగ్రెస్ ప్రభుత్వానికే సాధ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గురునులే నారాయణ, యూత్ అధ్యక్షులు దుర్గం ప్రశాంత్, మాజీ యూత్ నియోజకవర్గం అధ్యక్షులు జీవన్, నాగభూషన్, సంతోష్, మాజీ సర్పంచ్ తిరుపతి, గ్రామ పటేల్ , గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## బైంసా లో సార్వత్రిక పరీక్షా కేంద్రాలను తనిఖీ

### జిల్లా విద్యాధికారి.పి.రామారావు..

**ప్రజాపక్షం/బైంసా :** జిల్లా విద్యాశాఖ అధికారి పి.రామారావు బైంసా లోని సార్వత్రిక పరీక్షా కేంద్రాలను ఈ రోజు ఉదయం,మధ్యాహ్నం వేళల్లో సందర్శించడం జరిగింది.ప్రభుత్వ ఉన్నత పాఠశాల మదీనా కాలనీను తనిఖీ చేశారు.ప్రతీ గది లోకి వెళ్లి విద్యార్థులను తనిఖీ చేశారు.అభ్యర్థులను క్షుణ్ణంగా తనీఖీ చేయాలని,ఒకరు బదులు ఒకరు పరీక్ష రాయరాదని,ఇన్విజిలేటర్ లు జాగ్రత్తగా ఉండాలన్నారు.ఇతరులు ఎవరిని కూడా పరీక్ష కేంద్రం లోనికి అనుమతించవద్దని,ఎవరైనా విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే వారిని రిలీవ్ చేయవలసిందిగా అక్రడి సిఎస్ ప్రజ్యోత్ కుమార్,డిఓ కే.శ్రీనివాస్ కు సూచించడం జరిగింది.జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల కిసాన్ గల్లి ను తనిఖీ చేశారు.ప్రతీ గదిలోకి వెళ్లి తనిఖీ చేశారు.ఎవరు కూడా నకలు కోట్టరాదని,చూచిరాస్తే కేస్ బుక్ చేయడం జరుగుతుందని,భవిష్యత్తు లో పరీక్షలు రాయలేరని,ఎన్నో ఇబ్బందులు ఎదురవుతాయని అభ్యర్థులకు వివరంగా తెలపడం జరిగింది.అభ్యర్థుల ఆధార్ కార్డ్‌లను,హాల్ టికెట్ తో ఫోటో,సంతకం లతో సరిచూడాలన్నారు.అభ్యర్థులను సమయానికి లోనికి అనుమతించాలని 5 నిల ఆలస్యానికి మాత్రమే అనుమతి ఉందని,గమనించాలని తెలిపారు. ఎటువంటి కాపీయింగ్ కి పాల్పడకుండా జాగ్రత్తగా ఉండాలని సిఎస్ అజీమ్,డిఓ నాగభూషన్ లకు సూచించారు.

## పోచమ్మ దేవాలయానికి కొత్త చైర్మన్ సింగం బోజ గౌడ్



**ప్రజాపక్షం/సారంగాపూర్ :** నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలంలోని ఆడెల్లి గ్రామంలో ఉన్న శ్రీ మహా ఆడెల్లి పోచమ్మ దేవాలయంలో శుక్రవారం నూతన పాలక వర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం ఘనంగా జరిగింది.దేవాదాయ శాఖ ఈవో రమేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సింగం బోజ గౌడ నూతన ఆలయ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించారు.దేవాలయ అభివృద్ధికి సకల విధాలుగా కృషి చేస్తానని చైర్మన్ జోజ గౌడ్ హామీ ఇచ్చారు.దేవాలయ కమిటీ ఇతర సభ్యులు,గ్రామ పెద్దలు,భక్తులు,ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు అనంతరం ఆలయ అభివృద్ధి,భక్తుల సౌకర్యాలపై ప్రత్యేకంగా చర్చించారు.

## కోనేరు నిత్యాన్నదాన సత్రానికి 4 ఆవులు విరాళం



**ప్రజాపక్షం/ కాగజ్‌నగర్ :** కాగజ్‌నగర్ పట్టణంలోని ప్ర యాణ ప్రాంగణం ఎదురుగా ఉన్న కోనేరు నిత్యాన్నదాన సత్రానికి హైదరాబాద్‌కు చెందిన హేమంత్ గురువారం నాలుగు ఆవులను దానంగా అందజేశారు. ఈ సందర్భంగా హేమంత్ మాట్లాడుతూ మాజీ ఎంఎల్ఎ కోనేరు కోనప్ప నాలుగు సంవత్సరాలుగా అన్నదాన సత్రం ఏర్పాటు చేసి ప్రతీ రోజు వేలాది మంది ఆకలి తీరుస్తున్నారని తెలుసుకున్నానని అన్నారు. ఆ అన్నదాన సత్రానికి తనవంతు సహకారం అందించాలనే ఉద్దేశ్యంతో, రోజుకు ఒక్కో ఆవు 10 లీటర్ల చొప్పున పాలిచ్చే నాలుగు గిర్ ఆవులను నిత్యాన్నదాన సత్రం వద్ద కోనేరు కోనప్పకు అందజేసినట్లు తెలిపారు. అన్నదాన పత్రానికి భోజనానికి వచ్చే ప్రజలకు ఆవు పాలు, పెరుగు అందించం ద్వారా ఈ మహోత్తర కార్యక్రమంలో తాను భాగస్వామి అయినందుకు సంతోషిస్తున్నానని ఆయన సందర్భంగా పేర్కొన్నారు. మొదట రెండు ఆవులను అందజేయగా, మరో రెండు ఆవులను త్వరలో అందజేస్తానని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం ఆవులకు పూజలు నిర్వహించి, దాత హేమంత్‌కు కోనేరు కోనప్ప కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోనేరు కోనప్ప సతీమణి రమాదేవి, మాజీ జడ్పి చైర్మన్ కోనేరు కృష్ణారావు, కాసం శ్రీనివాస్, కార్యకర్తలు, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పహల్గామ్ అమరులకు కొవ్వొత్తులతో నివాళి

### ముష్కరుల దిష్టిబొమ్మ దగ్ధం..



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** ఇండియన్ మెడికల్ అసోసియేషన్(ఐయంఎ) నిర్మల్ శాఖ ఆధ్వర్యంలో రెండు రోజుల క్రితం పహల్గామ ఉగ్రవాద దాడిలో అమరులైన పర్యాటకులకు కొవ్వొత్తులతో నివాళులర్పించారు.తదనంతరం ముష్కరుల దిష్టిబొమ్మను దగ్గం చేశారు.ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ ఈ అమానవీయ,హేయమైన చర్యను ప్రతి ఒక్క భారతీయుడు ముక్తకంఠంతో ఖండించాలని పేర్కొన్నారు.ఇంతటి మరణ హోమం సృష్టించిన అగంతులకులను ప్రభుత్వం వెంటనే పట్టుకుని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.వైద్యులంతా కలిసి దేశభక్తి నినాదాలు చేస్తూ డాక్టర్స్ లేన్ లోని జనప్రియ సిటీ స్కాన్ ప్రాంగణం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలిగా వెళ్లారు.ఈ కార్యక్రమంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ మురళీధర్,సీనియర్ వైద్యులు ఎథిక్స్ కమిటీ కన్వీనర్ డాక్టర్ అప్పాల చక్రధారి,డా.రమేష్,డా.ముకేశ్,డాక్టర్ అప్పాల కృష్ణంరాజు,డాక్టర్ శ్రీనివాస్,డాక్టర్ నాగరంజని,డా.శ్రీకాంత్,డా.వెంకటరమణ,డాక్టర్ యోగేష్, డా.ప్రవీణ్, డా.వేణు గోపాలకృష్ణ,డా.బి.ఎల్,ఎన్ రెడ్డి,డా.సుచిన్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి నిత్యావసర వస్తువుల పంపిణి



**ప్రజాపక్షం/మందమర్రి :** మందమర్రి ఆటో కార్మిక సేవా సమితి తమ సేవా గుణాన్ని చాటుకుంది. అంగడి బజార్‌కు చెందిన జాడి రామచందర్ అనే వ్యక్తి హైబిపి కారణంగా బ్రెయిన్‌లో రక్తం గడ్డకట్టి నెల రోజుల క్రితం పక్షవాతానికి గురయ్యారు. కాలు, చేయి చచ్చుబడిపోవడంతో జీవనోపాధి కోల్పోయిన ఆయన ముగ్గురు పిల్లలతో తిండికి కూడా ఇబ్బంది పడుతున్న దీన స్థితిని గమనించిన ఆటో కార్మిక సేవా సమితి వెంటనే స్పందించింది. సమితి ఆధ్వర్యంలో రామచందర్ కుటుంబానికి 25 కిలోల బియ్యంతో పాటు నెలకు సరిపడా నిత్యావసర సరుకులను అందజేసినట్లు ఆటో కార్మిక సేవా సమితి చైర్మన్ నేరెళ్ల వెంకటేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ సూరం శ్రీనివాస్, భూకాల సంతోష్, రెడ్డి సతీష్, చొప్పరి లచ్చన్న, కోశాదికారి గోశిక ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు. ఆపదలో ఉన్న కుటుంబానికి ఆసరగా నిలిచిన ఆటో కార్మికుల సమితిని పలువురు అభినందించారు.

## మాదారం పోలీసుల ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం



**ప్రజాపక్షం/తాండూర్ :** మాదారం పోలీసుల ఆధ్వర్యంలో ఈనెల 27న మండలంలోని నర్సాపూర్ గ్రామ పంచాయతీ ప్రాంగణంలో మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నారు. పోలీసు మీకోసం కార్యక్రమంలో భాగంగా ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఈ శిబిరం ఉంటుందని మాదారం ఎస్ఐ సౌజన్య తెలిపారు. అనుభవజ్ఞులైన వైద్య బృందం జనరల్ మెడిసిన్ , పల్మోనాలజీ (ఛాతి వైద్యం), ఆర్థోపెడిక్,గైనకాలజీ, జనరల్ సర్జరీ, ఇఎన్‌టి, రేడియాలజీ, కార్డియాలజీ, ఆప్తమాలజీ, (కంటివైద్యం), డెంటల్, డెర్మటాలజీ (చర్మ వైద్యం), పిడియాట్రిక్ (పిల్లల వైద్యం) పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. అంతే కాకుండా ఇసిజి, 2డి ఎకో, యూఎస్‌జి స్కాన్, పిఇటి, షుగర్, బిపి, కంటి, వినికిడి పరీక్షలు కూడా ఉచితంగా చేయనున్నట్లు తెలిపారు. రోగులను పరిక్షించిన అనంతరం వైద్యుల సలమా మేరకు మందులు కూడా ఉచితంగా అందజేస్తారని అన్నారు. నర్సాపూర్, ఎంవికే త్రి ఇంక్లైన్, నీలాయపల్లి, మాదారం గ్రామ పంచాయతీల పరిధిలోని గిరిజన ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఐ కోరారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన మరిన్ని వివరాల కోసం మాదారం పోలీస్ స్టేషన్ లేదా 8712656576 నెంబర్‌ను సంప్రదించవచ్చని ఎస్ఐ సౌజన్య తెలిపారు.

## నిస్వార్థ సేవకు నిదర్శనం ఒకెఆర్ ఫౌండేషన్..



**ప్రజాపక్షం/ఖానాపూర్ రూరల్ :** ఖానాపూర్ మండలం గోడలపంపు గ్రామ పంచాయతీ పరిధిలోని ఎస్సీ కాలనీకి చెందిన దళితవాడ నివాసితులైన నర్సయ్య,లక్ష్మి దంపతులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులతో కొట్టుదమిట్టాడుతున్నారు.నలుగురు కుమార్తెలు ఉన్న ఈ కుటుంబంలో పెద్ద కుమార్తె మానస వివాహం ఇటీవల నిశ్చయమైంది.నర్సయ్య అనారోగ్యంతో మంచానికి పరిమితమవడం,కుటుంబ ఆదాయం లేకపోవడం వల్ల మానస పెళ్లి నిర్వహణ పెద్ద సవాలుగా మారింది.ఈ నేపథ్యంలో తల్లిదండ్రులు ఒకేఆర్ ఫౌండేషన్‌ను సంప్రదించగా,ఫౌండేషన్ సానుభూతితో స్పందించింది.అందులో భాగంగా ఒడ్డెపల్లి అనుజ్ఞ కృష్ణంరాజు దంపతులు తమ కుటుంబ సమేతంగా గ్రామానికి చేరుకుని మానసకు మంగళ సూత్రం,మట్టెలు,చీరను అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు,ఒకేఆర్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.



## సింగరేణి ఉన్నత పాఠశాలలో ప్రవేశాలకు ఆహ్వానం

**ప్రజాపక్షం/మందమర్రి :** మందమర్రిలోని సింగరేణి కాలరీస్ ఉన్నత పాఠశాలలో 2025 26 విద్యా సంవత్సరానికి ప్రవేశాలు ప్రారంభమయ్యాయి. ఈ విషయాన్ని పాఠశాల కరెస్పాండెంట్, పర్సనల్ మేనేజర్ ఎస్. శ్యాంసుందర్, ప్రధానోపాధ్యాయులు జె. పురుషోత్తం సంయుక్తంగా ఒక ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్ 24వ తేదీ నుంచి జూన్ 30వ దేఈ వరకు దరఖాస్తులు స్వీకరించబడతాయని తెలిపారు. మందమర్రి పరిసర ప్రాంతాల సింగరేణి ఉద్యోగుల పిల్లలు, భూనిర్వాసిత ప్రాంతాల ప్రజల పిల్లలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. పూర్తి విరాల కోసం ప్రతీరోజు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పాఠశాలకు నేరుగా వచ్చి గానీ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జె. పురుషోత్తం 9849215692 నెంబర్‌లో సంప్రదించాలని పేర్కొన్నారు.

## పాస్టర్ రమేష్‌ను పరామర్శించిన సిపిఐ



**ప్రజాపక్షం/నిజామాబాద్ అర్బన్ :** జిల్లా పాస్టర్ కర్క రమేష్ తండ్రి రాములు పొలంలో పని చేస్తూ వడదెబ్బతో ఇటీవల మృతి చెందగా గురువారం ధర్పల్లి మండలం వాడీ గ్రామంలోని రమేష్ స్వగృహంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్, ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఓమయ్య, చక్రపాణి, రఘురాం, రాజకుమార్ పరామర్శించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు ఓదార్చారు.

# కెకె ఒసిపి ఉద్యోగుల హెచ్‌ఆర్‌ఎలో వివక్ష



**ప్రజాపక్షం/ మందమర్రి :** మందమర్రి మున్సిపాలిటి పరిధిలోని కెకె ఒసిపి గనిలో పనిచేస్తున్న క్వార్టర్లు లేని ఉద్యోగులకు మందమర్రి ఏరియాలోని ఇతర గనుల మాదిరిగా 10 శాతం హెచ్‌ఆర్‌ఎ చెల్లించడం లేదని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు గురువారం కెకె ఓసిపి ఉద్యోగులు మేనేజర్‌కు వినతిప్రతం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపాలిటి పరిధిలో ఉన్న కెకె ఓసిపి గనిలో పనిచేస్తున్నప్పటికి, క్వార్టర్లు పొందని ఉద్యోగుకలు మందమర్రి ఏరియాలోని ఇతర గనులలో చెల్లిస్తున్న విధంగా 10 శాతం హెచ్‌ఆర్‌ఎ ఇవ్వడం లేదని, మందమర్రి ఏరియాలో ఎక్సెస్ క్వార్టర్లు ఉన్నాయని చెబుతూ కేవలం కెకె ఓసిపి కార్మికులకు మాత్రమే హెచ్‌ఆర్‌ఎ నిరాకరిస్తున్నారని తెలిపారు. మందమర్రి ఏరియాలో కెకె ఓసిపి మినహా మునిసిపాలిటి పరిధిలోని ఇతర గనులు, విభాగాలలో పనిచేస్తున్న ఉద్యోగులకు మాత్రమే ఎక్సెస్ క్వార్టర్లు ఉన్నాయని చూపించి వారికి హెచ్‌ఆర్‌ఎ ఇవ్వకపోవడం విక్షాపూరితంగా ఉందని ఆరోపించారు. ప్రస్తుతం కెకె ఓసిపి కార్యాలయం ఉన్న స్థలంలో గతంలో కెకె 2 గని కార్యాలయం ఉండేదని, ఆ సమయంలో కెకె 2 గనిలో పనిచేసిన ఉద్యోగులకు కూడా 10 శాతం హెచ్‌ఆర్‌ఎ చెల్లించారని వివరించార. జూన్ 2016లో సైతం కెకె గని 2 ఉద్యోగులకు 10 శాతం హెచ్‌ఆర్‌ఎ చెల్లించడం జరిగిందని, అదే విధంగా మందమర్రి మున్సిపాలిటిలని ఇతర గనులలో చెల్లిస్తున్న విధంగానే తమకు కూడా 10 శాతం హెచ్‌ఆర్‌ఎ చెల్లించేలా చూడాలని ఉద్యోగులు విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా పంచాయతీరాజ్ దినోత్సవం



**ప్రజాపక్షం/కాసిపేట :** జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని కాసిపేట మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఎంపిడిఓ సత్యనారాయణ సింగ్, ఎంపీఓ షేక్ సప్దర్ అలీ, కార్యాలయ సిబ్బందితో కలిసి కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకన్నారు. ఈ సందర్భంగా ఎంపీడిఓ మాట్లాడుతూ భారత ప్రభుత్వం 73వ రాజ్యాంగ సవరణ చట్టం 1992 ద్వారా పంచాయతీ రాజ్ వ్యవస్థను ఏర్పాటు చేసిందని తెలిపారు. 1993 ఏప్రిల్ 24 నుంచి ఈ చట్టం అమల్లోకి రావడంతో ఏటా ఈ రోజును జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవంగా జరుపుకుంటున్నామని ఆయన అన్నారు. ప్రభుత్వ పథకాలను గ్రామస్తాయికి చేరువ చేసేందుకు పంచాయతీరాజ్ శాఖ కృషి చేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ షేక్ సప్దర్ అలీ, సీనియర్ అసిస్టెంట్ లక్ష్మి నారాయణ, పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తుతో అధ్యాపక బృందం చెలగాటం

**ప్రజాపక్షం / బాన్సువాడ :** బాన్సువాడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సీటు దొరకాలంటే ఎన్నో ప్రయత్నాలు చేస్తే గాని దొరకని పరిస్తితి నుంచి ప్రస్తుతం జూనియర్ కళాశాలలో తమ పిల్లలను చేర్పించేందుకు ఆసక్తి కనబరచడం లేదు. ఇటీవల ఇంటర్మీడియట్ ఫలితాల్లో మొదటి సంవత్సరం ఉర్దూ మీడియంలో 69 మంది విద్యార్థులకు గాను 43 మంది విద్యార్థులు ఉత్తీర్ణులవగా, ఇంగ్లీష్ మీడియంలో 27 మందికి 13 మంది ఉత్తీర్ణులవగా, తెలుగు మీడియంలో 59 మందికి కేవలం 9 మంది విద్యార్థులే ఉత్తీర్ణులు కావడం గమనార్హం. ద్వితీయ సంవత్సరంలో ఉర్దూ మీడియంలో 63 మంది విద్యార్థులకు గాను 53 మంది విద్యార్థులు ఉత్తీర్ణత కాగా, ఇంగ్లీష్ మీడియంలో 27 మంది విద్యార్థులకు గాను ముగ్గురే పాసవ్వగా, తెలుగు మీడియంలో 17 మంది విద్యార్థులకు గాను కేవలం 12 మంది విద్యార్థులు ఉత్తీర్ణులు అయినట్టు ఫలితాలు రావడంతో బాన్సువాడ చుట్టుపక్కల ప్రాంతాల విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తమ పిల్లలను చేర్పించేందుకు వెనుకంజ వేస్తున్నారు.

**ఫలితాలు తమకు అనుకూలంగా వస్తే క్రెడిట్ అంతా నాయకులకు, అధ్యాపకులకు...**

పలితాలు తమకు అనుకూలంగా వస్తే అధ్యాపకుల కృషితో పాటు స్థానిక రాజకీయ నాయకుల కృషితోనే కళాశాలకు ఉత్తమ ఫలితాలు రావడం జరిగిందని చెప్పుకునే నాయకులు అధ్యాపకులు ఒకసారి జూనియర్ కళాశాల ఫలితాలపై చర్చ చేయాల్సి ఉంది. కళాశాలలో బోధన సిబ్బంది పూర్తిస్తాయిలో ఉన్నప్పటికి విద్యార్తులను సరైన పద్ధతిలో బోధన అందించకపోవడం వల్లే ఫలితాలు వచ్చాయని విద్యార్థుల తల్లిదండ్రులు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత కళాశాల అధ్యాపకులు, కళాశాల కమిటి బృందం సభ్యులు కళాశాల ఇంటర్మీడియట్ ఫలితాలపై చర్చ నిర్వహించి విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించడంతో పాటు విద్యార్థులను మరింత రాణించేందుకు కృషిచేయాలని విద్యావేత్తలు, విద్యార్థుల తల్లిదండ్రులు కోరుకుంటున్నారు.

## కారుణ్య నియామక పత్రం అందజేత



**ప్రజాపక్షం/మందమర్రి :** మందమర్రి ఏరియాలో జనరల్ మేనేజర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మెడికల్ ఇన్వాలిడేషన్ కింద అర్హత సాధించిన ఒక డిసెండెంట్‌కు మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ జి. దేవేందర్ కారుణ్య నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా దేవేందర్ మాట్లాడుతూ మందమర్రి ఏరియాలో ఇప్పటి వరకు కారుణ్య నియామకాల ద్వారా 1973 మందికి ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఇతర పరిశ్రమలతో పోలిస్తే సింగరేణిలో పని ప్రదేశాలు, పని వేళలు భిన్నంగా ఉంటాయని ఆయన గుర్తు చేశారు. విధులకు గైర్హాజరు అయితే ఉద్యోగ భద్రతకు ముప్పు వాటిల్లే అవకాశం ఉందని కాబట్టి కష్టపడి పని చేసి ఉన్నతస్థాయికి ఎదగాలని ఆయన ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ ఎస్. శ్యాంసుందర్, ఎఐటియూసి జిఎం స్ట్రక్చర్ కమిటి మెంబర్ సివి. రమణ, అధికారుల సంఘం అధ్యక్షులు కె. రవి పాల్గొన్నారు.

## ఆర్మూర్ ఎమ్మెల్యేపై అనుచిత వ్యాఖ్యలు సరికావు



**ప్రజాపక్షం / ఆర్మూర్ :** ఎమ్మెల్యే రాకేశ్ రెడ్డి నిత్యం ప్రజల కోసం ప్రజా శ్రేయస్సు కోసం మాత్రమే పాటుపడతాడని, అలాంటి వ్యక్తిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం కాంగ్రెస్ నాయకుడు వినయ్ రెడ్డికి, అతని బృందానికి అలవాటుగా మారిందని, ఇకనుండి వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని, రెండుసార్లు ఎమ్మెల్యేగా పోటీచేసినా గెలవని అభ్యర్థి వినయ్ రెడ్డి అని రాకేష్ రెడ్డి కేవలం తన వ్యక్తిత్వంతో మూడు నెలల్లో ఎమ్మెల్యేగా గెలిచి రాష్ట్ర నాయకుడు అయ్యాడని, ఇంటిగ్రేట్ స్కూలు మంజూరు విషయంలో రాకేష్ రెడ్డి చొరవతోనే ఆర్మూర్‌కు మంజూరైందని, సాక్షాత్తు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో చెప్పారని అది గుర్తు చేసుకోవాలని ఆర్మూర్ అసెంబ్లీ నియోజకవర్గ బిజెపి కన్వీనర్ పాలెపు రాజు అన్నారు. ఎమ్మెల్యేగా పైడి రాకేష్ రెడ్డి నిత్యం ప్రజలకు నాయకులకు అందుబాటులో ఉంటుండు అని ఆర్మూర్ పట్టణ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే అడిగితే నిధులు ఇచ్చామని స్వయాన మంత్రి లేఖ ద్వారా చెప్పడంతో తెలుస్తోంది. ఆర్మూర్ నియోజకవర్గంలో ప్రసుత్తమున్న కాంగ్రెస్ నాయకులు గతంలో జీవన్‌రెడ్డి దగ్గర ఉన్న నాయకులు మాత్రమే అని, జీవన్‌రెడ్డి, వినయ్ రెడ్డి ఒక్కటే అనడానికి ఇది నిదర్శనమని, వినయ్ రెడ్డి కనీసం వార్డు మెంబర్‌గా కూడా గెలవలేదని, రాజకీయంగా వినయ్ రెడ్డికి భవిష్యత్తు లేదని తన చుట్టు ఉన్న నాయకులు వాపోతున్నారని బిజెపి నాయకులు అన్నారు. సమావేశంలో బిజెపి సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హక్కుల సాధన కోసం ఐక్యంగా ఉద్యమిద్దాం..



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** నిర్మల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.అనంతరం సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మెనసురేష్ మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్స్కు హెల్పర్స్ కు మినీ టీచర్స్ కు మే నెల అంతా సెలవులు ఇవ్వాలి,ప్రభుత్వ పాఠశాలకు ఏ విధంగా సెలవు ఇచ్చారో అదే విధంగా అంగన్వాడీ స్కూల్లో సెలవులు ఇవ్వాలని ప్రభుత్వానికి పెద్ద పిల్ల లెక్కే సెలపులు ఉంటే 3 సంవత్సరాల లోపు ఉన్న అంగన్వాడీ స్కూల్‌కి వస్తున్న పిల్లలకు కూడా ఎండాకాలం మే నెల అంతా సెలవులు ఇవ్వాలి,అంగన్వాడీ హక్కుల సాధన కోసం అందరూ కలసికట్టుగా ఐక్యంగా ఉద్యమిద్దాం,అంగన్వాడీ కేంద్రాలను బలహీన పరచడం కోసమే పిఎం.శ్రీ పథకం కేంద్ర ప్రభుత్వం తీసుకవచ్చిందని క్రమక్రమంగా అంగన్వాడీ కేంద్రాలను రద్దు చేసే కుట్రలో భాగమే ఈ పిఎం శ్రీ పథకం అన్నారు.ఐసిడిఎస్ వస్తున్న నిధులను దారిమళ్లించి పి.ఎం. శ్రీ కి ఖర్చు చేస్తున్నరన్నారు.జిఓ నెంబర్ 14ను వెంటనే రద్దు చెయ్యాలని వారు డిమాండ్ చేశారు.అంగన్వాడీ కేంద్రాల ఖుషి ఫలితమే దేశంలో పౌష్టికాహార లోపం తగ్గుదల బాలింతల జబ్బుల నివారణ పోలో నివారణ వంటి విషయాల్లో దేశం అద్భుతమైన ప్రగతిని సాధిస్తుందన్నారు.గత 50 సంవత్సరాలుగా అంగన్వాడీ కేంద్రాలు ఆశేషమైన కృషి ఫలితంగా 15 రకాల జబ్బులు నివారించడంతో ప్రముఖ పాత్ర పోషిస్తుంది అన్నారు.అంగన్వాడీ కేంద్రాలు బలహీన పరచడం వలన బలహీన వర్గాల ప్రజలకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందన్నారు.అంగన్వాడీ కేంద్రాల్లో ఇప్పటికే పూర్వ ప్రాథమిక విద్య కొనసాగిస్తున్నారని దీన్ని సమర్థవంతంగా నిర్వహించడానికి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించి అంగన్వాడి కేంద్రాల్లో మెరుగైన వసతులు కల్పించాలని వారు కోరారు.నూతన విదాయ విధానం పేరుతోటి కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వినాశకర విధానాలు ఐసిడివెస్ను ప్రజలకు దూరం చేస్తున్నాయని ఐసిడిఎస్ రక్షణ అంగన్వాడీ కేంద్రాల బలోపేతం కోసం సిఐటియు నిరంతరం కృషి చేస్తుందన్నారు.అంగన్వాడీ కేంద్రాల్లో ఒకే యాప్ ను అమలు చేయాలి మినీ టీచర్స్ కు పెండింగ్ లో ఉన్న 11 నెల వేతనం విడుదల చేయాలి పిఎఫ్,ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని వారు కోరారు.ఉద్యోగ భద్రత లేక అంగన్వాడీ కేంద్రాల్లో అధికారుల వేధింపులు ప్రజాప్రతినిధుల వేధింపులు గ్రామస్థాయి రాజకీయ నాయకుల వేధింపులు రోజురోజుకు తీవ్రతరం అవుతున్నాయని,ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల్లో నాణ్యమైన గుడ్లను మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు.రిటైర్మెంట్ బెనిఫిట్ పెంచాలని వారు కోరారు.అంగన్వాడీ కేంద్రాల్లో పక్కా భవనాలు మరుగుదొడ్డ సౌకర్యం బీరువాలు లేక రికార్డులు భద్రపరచుకోవడానికి అనేక ఇబ్బందులు కలుగుతున్నాయని బల్లాలు కుర్చీలు లేక ఇబ్బందులు పడుతున్నారని వాటిని వెంటనే ప్రభుత్వం మంజూరు చేయాలని వారు కోరారు.సెక్టార్ ప్రాజెక్టు పోషకాహార మీటింగులు బిఎల్‌ఓల డ్యూటీలు వల్ల అంగన్వాడీ కేంద్రాల్లో ఉండలేక ఇబ్బందులు పడుతున్నారని కావున వారికి ఇతర పథకాలు సర్వే డ్యూటీలు వెయ్యొద్దన్నారు.అంగన్వాడీ కేంద్రాలకు మే నెల సెల సెలవులు ప్రకించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(సి.ఐ.టియు) జిల్లా ఉపాధ్యక్షుడు దేవిక,లావణ్య,రేష్మ,జిల్లా సహాయ కార్యదర్శిలు రమ్య,భాగ్య జిల్లా నాయకులు పుష్పలత కవిత,మీనాక్షి,నర్సమ్మ,తదితరులు పాల్గొన్నారు.

# 27న పుష్ప గ్రాండ్ కన్వెన్షన్‌లో మెగా జాబ్ మేళా

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** ఈ నెల 27న జిల్లా కేంద్రం లోని పుష్ప గ్రాండ్ కన్వెన్షన్ హాల్లో జరిగే మెగా జాబ్ మేళా కార్యక్రమానికి వచ్చే యువతకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అధికారులను ఆదేశించారు. గురువారం జాబ్ మేళా ఏర్పాట్లుపై రెవెన్యూ, పోలీస్, పంచాయతి రాజ్, పరిశ్రమ లు, వైద్య, విద్య, ఆర్టిఓ, సింగరేణి, జెన్కో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుండి సుమారు పదిహేను వేల మంది నిరుద్యోగ యువత జాబ్ మేళాకు హాజరయ్యే అవకాశాలు ఉన్నాయని, వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో తగు ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఇప్పటి వరకు ఆన్లైన్ ద్వారా 7,624 మంది నిరుద్యోగులు పేర్లు నమోదు చేసుకున్నట్లు తెలిపారు. గ్రామాల నుండి జిల్లా కేంద్రానికి చేరుకోవడానికి రవాణా సౌకర్యం ఏర్పాటు తో పాటు మంచి నీరు, మజ్జిగ, అల్పాహారం తదితర ఏర్పాట్లను చేయాలని అధికారులను ఆదేశించారు. పుష్ప గ్రాండ్ లో మంచినీరు, స్టాల్స్ ఏర్పాటు చేయాలని సింగరేణి జీఎంకు సూచించారు. ఎందరో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించే ఈ మహోన్నత కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ తమ సొంత కార్యక్రమంగా భావించి అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఉపాధి లభించక చదువుకున్న యువత చెడు వ్యసనాలకు బానిసలుగా మారుతున్నారని వారిని సన్మార్గంలో నడిపంచాల్సిన భాధ్యత మనందరిపై ఉందని, యువత ఉపాధి అవకాశాలు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా బలోపేతం అవుతారని సూచించారు. వేసవి దృష్ట్యా అత్యవసర మందులు, ఒఆర్ఎస్ ప్యాకెట్లు, అంబులెన్స్ ఏర్పాటుతో పాటు ప్రధాన ఆసుపత్రిలో అత్యవసర బెడ్లు అందుబాటులో ఉంచాలని వైద్యాధికారులకి సూచించారు. కొంత మంది ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోలేని వారి కోసం అదే రోజు నమోదు చేసుకోవడానికి అవకాశం కల్పించినట్లు తెలిపారు. 87 కంపెనీలు వస్తున్నట్లు సమాచారం ఇచ్చారని, పెరిగే అవకాశముందని తగినట్లు ఏర్పాట్లు, స్టాల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. జాబ్ మేళా విజయవంతానికి గ్రామస్థాయిలో పంచాయతీ కార్యదర్శి, మండల స్థాయిలో ఎంపిడిఒ, ఎమ్మార్వో, జిల్లా స్థాయిలో స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ కన్వీనర్ గాఉంటారన్నారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, సింగరేణి జిఎం రాజేశ్వర రెడ్డి, జెన్‌కొసిఇ , డిపిఒ నారాయణరావు, డిఆర్‌డిఒ, జిల్లా వైద్యాధికారి , పరిశ్రమల జిఎం సిద్దార్థ, క్రీడల అధికారి,ఆర్‌టిఒ సంధాని,డిఇఒ,ఆర్‌డిఒ రవి, తహసీల్దార్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీనివాస్‌గౌడ్‌ను పరామర్శించిన ఎమ్మెల్సీ



**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** బిఆర్ఎస్ జగదేవ్‌పూర్ మండల అధ్యక్షులు పనుగట్ల శ్రీనివాస్‌గౌడ్‌ను ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డి పరామర్శించారు. ఇటీవల కాలుకు గాయమై హైదరాబాద్‌లో ఓ ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్సపొందుతున్న శ్రీనివాస్‌గౌడ్‌ను గురువారం ఎమ్మెల్సీ యాదవరెడ్డి, పీర్లపల్లి మాజీ సర్పంచ్ యాదవరెడ్డితో పాటు పార్టీ నాయకులు సుధాకర్‌రెడ్డి, ఉపేందర్‌రెడ్డి, మల్లేశం, కనకయ్య పరామర్శించారు.

# 27న రజతోత్సవ మహాసభ

**ప్రజాపక్షం/మహాదేవపూర్;**ఈ నెల 27 న వరంగల్‌లో బిఆర్ఎస్ పార్టీ నిర్వహించే రజతోత్సవ మహాసభను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పార్టీ మంథని నియోజక వర్గ మహిళా అధ్యక్షురాలు కేదారి గీతాబాయి పిలుపునిచ్చారు.గురువారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ ఇంచార్జి మాజీ ఎంఎల్‌ఎ పుట్ట మధు ఆదేశాల మేరకు బిఆరెస్ నాయకుల ఆధ్వర్యంలో రజతోత్సవ మహాసభ పోస్టర్ ఆవిశ్కరించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మహాసభకు భారీ సంఖ్యలో నాయకులు ప్రజలు కదలి వచ్చి విజయవంతం చేయాలని అన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీపతి బాపు,టౌన్ అధ్యక్షుడు కూరతోట రాకేష్,మహిళా మండల అధ్యక్షురాలు ఓడేటి స్వప్న,సీనియర్ నాయకులు ,బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు పాల్గొన్నారు.

# దుకాణదారులు వాణిజ్య లైసెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలి

### జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్



**ప్రజాపక్షం/జనగామప్రతినిధి:** కాణదారులు వాణిజ్య లైసెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ అన్నారు. గురువారం జనగామ మున్సిపాలిటి పరిధిలోని పలు దుకాణాలను జేసి పింకేష్ కుమార్ సందర్శించి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మహేంద్ర షోరూంను పర్యవేక్షించి సంబంధిత వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దుకాణాల యజమానులు వాణిజ్య లైసెన్స్‌ను తప్పనిసరిగా కలిగి ఉండాలన్నారు. ఈ తనిఖీలో ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులున్నారు.

# కోటగుళ్ల అభివృద్ధిలో అందరూ భాగస్వాములు

### దేవదాయ శాఖ డివిజనల్ ఇన్స్పెక్టర్ నందనం కవిత

### కోటగుళ్లలో ప్రత్యేక పూజలు



**ప్రజాపక్షం/గణపురం:**గణపురం మండల కేంద్రం లోని కోటగుళ్ల అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని దేవదాయ శాఖ డివిజనల్ ఇన్స్పెక్టర్ నందనం కవిత అన్నారు. గురువారం ఆమె సిబ్బందితో కలిసి కోట గుళ్ళ ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వహణ విషయమై కోటగుళ్ల పరిరక్షణ కమిటీ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రాబోయే రోజుల్లో 43 సెక్షన్ కింద కోట గుళ్ళు దేవాలయం పేరున రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుందన్నారు. దీంతో ఆలయం మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందని ఈ సందర్భంగా అన్నారు. ఆలయ నిర్వహణ పూర్తిగా కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలోనే కొనసాగుతుందని ఇందులో తమకు ఎలాంటి ప్రమేయం ఉండదని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిడిఎన్ అర్చక సంఘం రాష్ట్ర క్రమశిక్షణ సంఘం కార్యదర్శి కర్నే సాంబయ్య, డిడిఎన్ అర్చక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మహదేవ్, జిల్లా కోశాధికారి సాంబశివుడు, అర్చకులు గురు మూర్తి, చంద్రశేఖర్, రాజు, కోటగుళ్ల పరిరక్షణ కమిటీ గౌరవ అధ్యక్షులు, సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారిని ఆశీర్వదించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



**ప్రజాపక్షం/పాలకుర్తి:** బిఆర్ఎస్ నాయకులు దాసరి మధు కూతురు చిన్నారి ఐశ్వర్య శారీ ఫంక్షన్ గురువారం జరుగగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఆయన వెంట కరుణాకర్‌రెడ్డి, ఎడవెల్లి కృష్ణ, వెంకటేష్, సోమనర్సయ్య, యాకయ్య, తదితరులున్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికీ పక్క ఇల్లు మంజూరు:ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/కొడకండ్ల:** అర్హులైన ప్రతి ఒక్కరికి పక్క ఇల్లు మంజూరుచేయడం జరుగుతుందని ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి అన్నారు. గురువారం మండల పార్టి అధ్యక్షులు సురేష్‌నాయక్, పట్టణ అధ్యక్షులు రవీందర్, వ్యవసాయ మార్కెట్ కమిటి డైరక్టర్లు దేశగాని నాగరాజు, గిరగాని క్రాంతి ఆధ్వర్యంలో హైధరాబాద్‌లోని ఎమ్మెల్యే నివాసంలో సమావేశం ఏర్పాటుచేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ కమిటి సభ్యులు పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శులు, అధ్యక్షులు అందరు పేద ప్రజలకు సహకరించి ఇంటి నిర్మాణానికి కృషి చేయాలన్నారు. ఇల్లు లేకుండా స్థలం ఉండి కట్టుకోవాలని ఆలోచన కలిగిన ప్రతి కుటుంబానికి ఇల్లు మంజూరు చేస్తామన్నారు. ప్రతి గ్రామానికి సరిపడా ఇండ్లను మంజూరు చేయించి ప్రతి ఒక్కరికి ఐదేళ్లలో ఇల్లు మంజూరు చేయించి నిర్మాణం చేయించే బాధ్యత తనదేనన్నారు. పేద ప్రజల సొంతింటి కలను నెరవేర్చగలిగే ఏకైక ప్రభుత్వం రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పలుగుల గడ్డ తండా అధ్యక్షులు నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

# వేంకటేశ్వర స్వామి కల్యాణ మహోత్సవం



**ప్రజాపక్షం/నిజాంపేట్:**నిజాంపేట మండల పరిధిలోని కాసింపూర్ గ్రామంలో గురువారం శ్రీ కాశీ విశ్వనాథ అభయాంజనేయ స్వామి 18 వ వార్షికోత్సవంలో భాగంగా శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా చేపట్టామన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం అభయాంజనేయ స్వామి ఆలయంలో పుణ్యా వచనం, గణపతి హోమం, అభిషేకకార్యక్రమాలతో పాటుశ్రీ వెంకటేశ్వరస్వామి కళ్యాణమహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించామనికళ్యాణ మహోత్సవంలో గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారన్నారు. కా ర్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,గ్రామస్తులుతదితరులుపాల్గొన్నారు.

# దోషులను కఠినంగా శిక్షించాలి:టిఎస్‌యుటిఎఫ్




**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** కాశ్మీర్‌లోని పహల్గాంలో యాత్రికులను లక్ష్యంగా చేసుకుని జరిగిన దాడిని తీవ్రంగా పరిగణించాలని, దోషులను కఠినంగా శిక్షించాలని భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరుగకుండా కట్టుదిట్టమైన భద్రతను పెంచాలని టిఎస్ యుటిఎఫ్ అధ్యక్షులు చంద్రశేఖర్‌రావు కోరారు. కాశ్మీర్ దాడిలో మృతిచెందిన వారికి సంతాపంగా టిఎస్ యు టిఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నెహ్రూపార్క్ నుండి చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ర్యాలీలో జిల్లా ప్రధాన కార్యదర్శి మాడూరి వెంకటేష్, జిల్లా కార్యదర్శి కృష్ణ, కనకయ్య, ఆగయ్య, రవీందర్, శ్రీనివాస్, భాస్కర్, ఉప్పలయ్య,నర్సింహులు,తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్మికులకు జీతాల్లేక జీవనోపాధికి



**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** మండలంలోని ఖాలాషాపూర్ గ్రామ పంచాయితీలో పనిచేస్తున్న పంచాయతి సిబ్బందికి గత మూడు, నాలుగు నెలలుగా జీతాలు అందక కుటుంబాలను పోషించుకోలేక వారు తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు. గ్రామంలో మురుగు తొలగింపు, చెత్త తరలింపు చేస్తూ నిరంతరం గ్రామ పరిశుభ్రత కోసం కృషి చేస్తున్న పంచాయితి కార్మికులకు తమ కుటుంబ పోషణ భారంగా మారిందని వారు ఆవేధన వ్యక్తం చేశారు. వేతనాలు సమయానికి రాకపోవడంతో పంచాయితి కార్మికులు కుటుంబ పోషణ కోసం అప్పులు చేసి మరీ కుటుంబాలను పోషిస్తూ అప్పుల బారిన పడుతున్నారని వారు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. కావున వెంటనే అధికారులు స్పందించి నాలుగు నెలలుగా పెండింగ్‌లో ఉన్న పంచాయితి కార్మికుల వేతనాలు తక్షణం చెల్లించాలని స్థానికులు కోరుతున్నారు.

